మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 17 జనవరి 2025 పేజీలు 8



- పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ దామోదర రాజనర్సింహ

# ప్రతినిరుపేదకు లబ్ధి జరగాలి





**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రతి నిరుపేదకు లబ్ధి జరిగేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమల య్యేలా చూడాలని ఆయన సూచించారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ప్రత్యేక అధికారి రవి, జిల్లా శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ఉమ్మడి మహబూ బ్ నగర్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూలంకషంగా సమీక్షించి జిల్లా కలెక్టర్లు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సిం హ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనుందన్నారు. పథకాల అమలులో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో ఎమ్మెల్యేలు, ఇందిరమ్మ కమిటీలను బాగస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతిని ధులు సమన్వయంతోపని చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగే గ్రామ సభల్లో తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా రెండు, మూడు గ్రామా లలో పాల్గొంటామని తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే కార్యక్రమ వివరాల సమాచారం ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే లకు ఇవ్వాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్న వారి పథకాల వర్తింపు పై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. గ్రామాల వారిగా లబ్ధిదారుల సంఖ్య, నిధుల మంజూరు గణంకాలతో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు ఇవ్వాలన్నారు.

***లోపాలు లేకుండా పథకాల అమలు :*** మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు లోపాలు లేకుండా పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక కు క్షేత్ర పరిశీలన, గ్రామ సభలు నిర్వహణ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగాలని, అర్హులు మిస్ కావొద్దన్నారు. ఆన్‌లైన్‌లోటిక్ చేయకపోవడం వల్ల అర్హులు కాకుండా పోతున్నారని ఆయన చెప్పారు.వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిశితంగా సర్వే చేయాలని సూచించారు. గూగుల్ మ్యాపింగ్ ద్వారా సర్వే చేస్తున్నారా లేదా అని మంత్రి ప్రశ్నించారు.నిబంధనలకు విరుద్ధంగా చేయవద్దని సూచించారు. కొత్త పథకాల అమలులో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. నాలుగు పథకాల అమలులో ల్యాప్స్ లేకుండా చూడాలన్నారు. పథకాల అమలు గురించి గ్రామాల్లో ఒకరోజు ముందే టామ్ టామ్ వేయించి గ్రామ సభలు నిర్వహించాలని, ఇందిరమ్మ కమిటీలు , గ్రామైక్య మహిళా సంఘాలను భాగస్వాములు చేయాలన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు ఆత్మీయ భరోసా ఒక గొప్ప పథకమని రు . పథకం వర్తించని వారు నిరాశ చెందకుండా మరోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సొంత స్థలం లేని వారికి మలి దఫా లో ఇళ్ళు వస్తాయని, జాగా లేని నిరుపేదలకు సర్ది చెప్పాలన్నారు.

మిగతా 2లో

## సొంతంగా రోడ్డును ఏర్పాటు చేసుకున్న ఎల్కూర్ గ్రామస్తులు

### - ఎన్నో ఏళ్ళ నుంచి ఈ సమస్య ఉన్న అధికారులు, నాయకులు పట్టించుకోలేదు?,



**మల్దకల్ మేజర్ న్యూస్:** మల్దకల్ మండల్ పరిధిలోని ఎల్కూరు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ఈ దారి పొడవునా నీళ్లు ఆగిన, పారిన ఆ గల్లీ వాళ్ళు మాత్రం నరకయాత్ర అనుభవించాం అన్నారు. అలాగే ఇతరత్రా పనుల కోసం బయటకు పోవాలన్న చాలా ఇబ్బంది కరమైన పరిస్థితి ఉండేది అక్కడ మురికి నీరు, విషపూరితమైనటువంటి విషసర్పాలు, ఈగలు, దోమలు అలాగే బైకులు, ఆటోలు వాహనదారులకు ఇబ్బంది పరిస్థితి ఉండేది అని అన్నారు. పిల్లలు బడులకు పోవాలన్న వృద్ధులు పోవాలన్నా వార్డులో ఉండే ప్రజలు భయ ఆందోళనకు

మిగతా 2లో

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు

### - ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్ర పరిధిలోని రాంపురంలో గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులు మహబూబ్నగర్ డిసి శ్రీనివాస్ రెడ్డి, ఏసీ విజయ భాస్కర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఈ ఎస్ గాయత్రి ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ మెంట్ అధికారులు నాటుసార తయారి స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 500 లీటర్ల బెల్లం పానుకం ధ్వంసం చేసి ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కల్వకుర్తి

మిగతా 2లో

## వెల్టూరు వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ నిధులతో చేపడుతున్న సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణంలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ వీవర్స్ కాలనీలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య లోపానికి ప్రధాన కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు వెల్దురు గ్రామ వీవర్స్ కాలనీలో జిల్లా పరిషత్ నిధులనుంచి 7లక్షలు ఖర్చు చేసి అండర్ డ్రైనేజి నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు పనులను నాణ్యవంతంగా వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, మాజీ ఎంపిటిసి %ఎ%. వెంకటయ్య మనిగిళ్ల తిరుపతిరెడ్డి గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, పెద్దమందడి తాసిల్దార్, పంచాయతీరాజ్ %రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిరుపేదకు లబ్ధి జరగాలి

(మొదటి పేజీ తరువాయి)







కొత్త పథకాల అమలులో అర్హుల ఎంపిక సమర్థవంతంగా నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కోరారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారికి ప్రభుత్వ పథకాల వర్తింపులో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిగిన చోటే స్క్రూటినీ కూడా అక్కడే చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తో చర్చించి జూరాలకు 5 టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. జర్నలిస్టులు కూడా ఇందిరమ్మ ఇండ్లను అడుగుతున్నారని ఒకసారి పరిశీలించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచు కుళ్ళ రాజేష్ రెడ్డి కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో టెక్నికల్, ప్రాక్టికల్ సమస్యలు తలెత్తుతున్నాయని, క్షేత్రస్థాయిలో ఫిల్టర్ చేసిన జాబితాను గ్రామ సభలో పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. ఎస్సి నియోజకవర్గంలో ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రులను కోరారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయేందిర బోయి, బదావత్ సంతోష్, ఆదర్శ్ సురభి,బి.ఎం. సంతోష్, ఆయా జిల్లాల ఆదనవు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సొంతంగా రోడ్డును ఏర్పాటు చేసుకున్న ఎల్కూర్ గ్రామస్తులు

(మొదటి పేజీ తరువాయి)

గురువు అవుతూనే ఉన్నామని అన్నారు. అయితే మా గ్రామ సమస్య ఏ అధికారి నాయకులు ఇంతవరకు ఈ సమస్య తీర్చలేదు అయితే చివరికి మా గ్రామస్తులు ముందుకు వచ్చి రోడ్డు దారి పొడవున ఉండే స్థలాల వాళ్లే సొంత ఖర్చులతో మట్టి చదును చేసి రోడ్డు పోవడానికి దారి ఏర్పాటు చేసుకున్నామని ఎల్కూరు గ్రామ ప్రజలు తెలిపారు.

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు

(మొదటి పేజీ తరువాయి)



ఎక్సైజ్ శాఖ సిఐ వెంకటరెడ్డి తెలిపారు. నాటుసార తయారుచేసిన, అమ్మిన, బెల్లం, పటిక విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిర్మూలన కోసం జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు ప్రత్యేక కార్యచరణ ( స్పెషల్ డ్రైవ్ ) నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. దాడుల్లో ఎన్ఫోర్స్ మెంట్ సీఐ వెంకట్ రెడ్డి, ట్రాస్క్ ఫోర్స్ సీఐ కవిత, చారకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు తిమ్మప్ప స్వామి హుండీ లెక్కింపు



**మల్దకల్ మేజర్ న్యూస్:** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం జాతర హుండీ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుండి ఆలయంలో పూజలు చేసి లెక్కింపు చేస్తారని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో హుండీ కార్యక్రమాన్ని జరుగుతుంది.

## పోలికే పహాడ్‌లో క్రికెట్ పోటీలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పొ లికేపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు చింతల బస్తి టీం 10000 రూపాయలు గెలుచుకోగా రెండో బహుమతి వాల్మీకి టీం 5000 రూపాయలు గెలుచుకున్నారు ఈ బహుమతులు ఉమ్మడి మండలాల ఇన్చార్జిసత్యశీలా రెడ్డి 15 వేల రూపాయలు అందజేయగా మంద కోటేశ్వర్ రెడ్డి 3500 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఐడిఓసిలో జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**- 45 మంది ఆటో డ్రైవర్లకు రక్తపోటు. కంటి పరీక్షలు - ఆర్టీసీ బస్టాండ్ లో రోడ్డు భద్రతపై కళాబృందంచే అవగాహన**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా రవాణా అధికారి బీ మానస ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శరీరంలో పట్టణంలోని 45 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నగా ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు జిల్లా వైద్య అధికారుల బృందం కంటి పరీక్షలు. 52 రకాల రక్త పరీక్షలు నిర్వహించారు అలాగే రక్తపోటు(బీ పీ)పరీక్షలు కూడా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వివిధ రకాల పరీక్షలు చేయించుకున్న ఆటోడ్రైవర్లకు హెల్త్ ప్రొఫైల్ ను అధికారుల బృందం అందజేశారు ఈ సందర్భంగా డిటిఓ మనసా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆటోలు నడిపే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రవాణా చట్టాలు తదితర అంశాల గురించి వివరించారు అనంతరం జిల్లా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందం రోడ్డు భద్రత పై వనపర్తి ఆర్టిసి బస్టాండ్లో ప్రయాణికులకు ఆర్టీసీ డ్రైవర్లకు పాటల రూపంలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఇందుకు ప్రతి ప్రయాణికుడు స్వయంగా ప్రతిజ్ఞ చేయాలని కోరారు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఇటీవల కాలంలో వనపర్తి జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన పలువురికి జిల్లా న్యాయమూర్తులు జైలు శిక్షలు జరిమానాలు విధించడం జరిగిందని డిటిఓ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు డిటిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చండి : ఎమ్ఆర్ఓకు వినతి



**మదనాపురం మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసాకింద రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరాకు 7500 వారి యొక్క అకౌంట్లో అమౌంట్లో జమ చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే లేదు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీని చేయాలి రైతు బోనస్ ప్రతి ఒక్క రైతుకు సత్వరమే వారి అకౌంట్లో వెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తూ రైతుల యొక్క హామీలను వెంటనే నెరవేర్చాలి అని మదనాపురం భారతీయ జనతా పార్టీ శాఖ తరపున ఎమ్ఆర్ఓకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. లేనిపక్షంలో రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ మదనాపురం మండల శాఖ తరపున మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు గౌడ్ మదనాపురం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బీమా కిషోర్, మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, బంగారు రవి, అమర్నాథ్, నితిన్, హరీష్, ఆంజనేయులు, శ్రీనివాసులు, అశోక్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**- బంగారు షాపుల యజమానులు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**







**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లారావుల గిరిధర్ అన్నారు. వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ శంకర్ గంజ్ కాలనీలలో 14 వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి, బులియన్ మర్చంట్ అధ్యక్షులు,అనిల్ కుమార్, సెక్రెటరీ, వేనాచారి, శంకర్ గంజి కాలనీవాసుల సహకారంతో 3 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,కాలనీ పెద్దలతో కలిసి గురువారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని శంకర్ గంజి లక్ష్మీ నరసింహ స్వామి గుడిలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్నిపట్టణాలలో,గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు షాపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను అమర్చుకోవాలని ప్రజలను ఎస్పీ గారు కోరారు. కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం కాలనీలలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, కాలనీలలో ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కాలనీలలో ఉన్న సిసి కెమెరాలు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి మరి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వనపర్తి టౌన్ లోని కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను, పెద్దలను ఎస్పీ గారు ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించి, ఘనంగా సన్మానించడం జరిగింది వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి గారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, క్రిష్ణ,వనపర్తి టౌన్ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి 14వ వార్డ్ కౌన్సిలర్ బ్రహ్మం చారి, బులియన్ మర్చంట్ అధ్యక్షుడు, శ్రీనివాసులు సెక్రెటరీ,వేణచారి, కాలనీ నాయకులు, పెద్దలు ప్రజలు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం -మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బంగారు, మహేష్, జంగమ్మ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఓదార్చారు, మృతుల కుటుంబాలకు 5వేల చొప్పున 15 వేల రూపాయల నగదును అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సత్యం, బిఆర్ఎస్ నాయకులు వట్టెపు బాలయ్య, రవీందర్ రెడ్డి, మల్లేష్, వట్టపు కిషోర్, భీమయ్య, విష్ణు, బాను, నాగరాజు తోటపల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్న్యూస్:** మండలపరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారు, మహేష్, జంగమ్మ బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం తక్షణసాయంగా 5వేల చొప్పున ముగ్గురికి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా లో ప్రధాన రహదారిపై ఓవర్ లోడ్ తో వస్తున్న లారీ బోల్తా పడడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు, ఓవర్ లోడ్ వాహనాలపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించారు, కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది, సీఐ నాగార్జున, జోక్యం చేసుకొని రోడ్డుపై ఉన్న లారీని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు, ఆయన వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్, భూపతిరెడ్డి, కౌన్సిలర్ గోరటి శ్రీను, ఎజాస్, చందన శ్రీధర్ రెడ్డి, సంతు యాదవ్, రమ కాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## యాదవుల అభివృద్ధికి సహకారం అందించండి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని యాదవుల అభివృద్ధికి సహకారం అందించాలని డిసిసి మాజీ అధ్యక్షులు శివ కుమార్ రెడ్డి ని జిల్లా యాదవ సంఘం నాయకులు కోరారు, జిల్లా కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించిన సదర్ పండుగ ను ప్రభుత్వ పరంగా నిర్వహించి తమ సహకారం అందించడం పట్ల జిల్లా యాదవ సంఘం నాయకులు శివ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు, కార్యక్రమంలో జిల్లా యదవ సంఘం అధ్యక్షులు బాలప్ప యాదవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, కోశాదికారి గోపాల్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు రఘు యాదవ్, శశికాంత్ యాదవ్, కృష్ణయ్య యాదవ్,చిన్నయ్య యాదవ్, ఉషన్న యాదవ్,చెన్న కేశవ యాదవ్,భాస్కర్ యాదవ్,రాజు యాదవ్,చందు యాదవ్, నాగులు యాదవ్ పాల్గొన్నారు.

# తాటిపాముల మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి

### - అనుమతులు లేకుండా ఎదేచ్ఛగా బ్లాస్టింగ్ - బ్లాస్టింగ్ ధాటికి పేదల ఇండ్లకు బీటలు
### - బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** అక్రమ మైనింగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు గురువారం వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్న ప్రాంతాన్ని మరియు బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ బి ఆర్ క్రషర్ యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎదేచ్ఛ గా బ్లాస్టింగ్ చేస్తున్నా కూడా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమ మైనింగ్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలో సంవత్సరాలుగా అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్నారని, దీంతోఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని గ్రామంలోని ప్రజలు ఎప్పుడు ఏం జరుగు తుందో తెలియక భయంతో జీవిస్తున్నారని అన్నారు. బ్లాస్టింగ్ శబ్దానికి పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, గుండె జబ్బులు ఉన్న వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అక్రమ మైనింగ్ మరియు బ్లాస్టింగ్ కార్యకలాపాలు స్థానిక పర్యావరణ వ్యవస్థకు కోలుకోలేని నష్టాన్ని కలిగించే అవకాశం ఉందన్నారు. అనుమతుల గురించి జిల్లా మైనింగ్ అధికారి, స్థానిక తహసీల్దార్ మరియు ఎస్సైలకు ఫోన్ చేసి అడగగా బ్లాస్టింగ్ చేయడానికి తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా, భద్రతా చర్యలు లేకుండా నిర్వహిస్తున్న అనధికార బ్లాస్టింగ్ కార్యకలాపాలను నిలిపివేసి, తాటిపాముల గ్రామంలోని నివాసితుల జీవితాలకు మరియు ఆస్తులకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, నాయకులు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, దేవర శివ, జితేందర్, మాజీ సర్పంచ్ బజారయ్య, నాగరాజు యాదవ్, వెంకటయ్య, పోషన్న, సుబద్రమ్మ, వెంకటమ్మ, సుశీలమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించండి



**బిజినపల్లి మేజర్న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం నాడు జరగబోయే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ సూచించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రవేశ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, పరిశీలకుల శిక్షణా కార్యక్రమం గురువారం నాడు బిజినపల్లి మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అదనపు కమిషనర్ రాజశేఖర్ రావు హాజరయ్యారు .ప్రవేశ పరీక్ష ఇన్చార్జివి భాస్కరాచారి స్వాగతోపాన్యాసం ఇస్తూ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పలు వివరాలను తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో శనివారం నాడు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు, ఇదివరకే ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకున్నటువంటి అభ్యర్థులు ఆన్లైన్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని హాజరుకావాలని సూచించారు . అలాగే ప్రవేశ పరీక్ష నిర్వహణలో పలు కేంద్రాల సూపరిండెంట్లు, పరిశీలకులు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను వివరించారు .ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలను కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6,000 మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసి ఉన్నారని ఇందుకు సంబంధించి 27 మంది సెంటర్ సుపండెంట్లను ,27 మంది కేంద్ర పరిశీలకులను వివిధ జిల్లాల విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో నియమించినట్లు, దీనికి సంబంధించి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక స్క్వాడ్ ను, పరిశీలకులను నియమించనున్నారని, వివిధ జిల్లాల పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్రావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని వివిధ కేంద్రాల సూపర్డెంట్లు పరిశీలకులు ఎనిమిది లీటర్లు ఈ ప్రవేశ పరీక్షను ప్రతిష్టగా తీసుకొని అత్యంత జాగ్రత్తగా ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ జి జానకి రాములు మాట్లాడుతూ ప్రతి ఏటా నవోదయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులకు వివిధ శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వందన సమర్పణ చేశారు. అనంతరం ఈ శిక్షణ కార్యక్రమంలో పరీక్ష పరీక్ష నిర్వహణకు సంబంధించిన నాన్ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను పంపిణీ చేశారు.

# గువ్వల బాల్ రాజ్ చిల్లర చిలిపి చేష్టలు మానుకో

### - ఛత్రు నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిల్లర చిలిపి చేష్టలు మానుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్సన్ చైర్మన్ నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణం లో బుధవారం రాత్రి స్థానిక భ్రమరాంబ దేవాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పూజా కార్యక్రమంలో ఉంటె,కావాలనే ఉద్దేశపూర్వకంగా రగడ చేయాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దేవాలయంలోకి దూసుకొచ్చి రాద్ధాంతంసృష్టించారని ,గమనించిన పోలీసులు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా చూశారని, అక్కడ ఎలాంటి ఘర్షణ జరగలేదని కావాలనే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాద్ధాంతం చేస్తున్నారని, ఇలాంటి చిల్లర చిలిపి చేష్టలు గువ్వల బాలరాజుకు కొత్తేమీ కాదని అన్నారు. గత15 సంవత్సరాలలో అనేక సంఘటనలకు అతనే కారణమని ,గుడుల వద్ద బడుల వద్ద రాజకీయం చేసే చిల్లర వ్యక్తి గువ్వల బాలరాజు మానుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ చైర్మన్ మాజీ సర్పంచ్ వీ చత్రు నాయక్, హితవు పలికారు, మాజీ ఎమ్మెల్యే అనేక సార్లు ఇలాంటి చిల్లర చిలిపి చేష్టలు చేశారని ప్రజల్లో ఉనికి కోల్పోయి మతస్థిమితం కోల్పోయి ఇలాంటివి చేస్తుంటారని అతను అలాంటి చిల్లరని ప్రజలు తిరస్కరించిన సిగ్గు రాలేదు అని అన్నారు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్న గువ్వల బాలరాజు గుడుల దగ్గర కుల రాజకీయాలు చేయొద్దని అన్నారు, గోపాల్ రెడ్డి పై మాజి ఎంఎల్ఏ గువ్వల బాల్ రాజ్ నిరాదరణ ఆరోపణలు మానుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంద మల్లికార్జున్, నాయిని జైపాల్,జబ్బు వెంకట్ యాదవ్, చింతల రాజ్ గోపాల్, కృష్ణ నాయక్,దేవేందర్, శివ,శక్రూ నాయక్, సైదులు పాల్గొన్నారు.

## నారాయణపేట్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రసన్న రెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పుల్లంగారి ప్రసన్న రెడ్డికి రెండవ సారి అవకాశం కల్పించారు. గురువారం గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. రెండవ సారి జిల్లా అధ్యక్షురాలుగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, కొడంగల్ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణ పేట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు. రాబోవు రోజుల్లో జిల్లాలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల నాటికి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రజలకు అందిస్తున్న పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**కోస్గి మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నాడు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెజ్జు రాములు, పట్టణ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు ఇద్రిస్, మాస్టర్ శ్రీనివాస్, మేకల రాజేష్, యెనుగుండ్ల బాలేష్,భానునాయక్,రాస్నం బలరాజ్ సూర్య రిపోర్టర్ బీడిల చంద్ర శేఖర్, గుడుమాల్ సూర్య రిపోర్టర్ షేక్ తహోసిన్, టీయూ డబ్ల్యు జే జిల్లాఉపాధ్యక్షుడు మాసుల వెంకట్,జిల్లా కార్యదర్శి అజీజ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాజ్, ఎండి ఫిరోజ్, మహాదేవుని ఆలయ కమిటీ చైర్మన్ సోమశేఖర్, వెంకట స్వామి, తదితరుల చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని కావేరి ఆసుపత్రిలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరానికి పట్టణంలో ప్రజలనుంచి అపూర్వస్పందన లభించింది. ఈ హెల్త్ క్యాంపో . దాదాపు 220 మంది రోగులు కు డాక్టర్ ప్రియాంక రోగులకు రోగులను పరీక్షించి వారి ఆరోగ్యం పట్ల తగు సూచనలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అనంతరంరోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్ లయన్ విశ్వకర్రాల చంద్ర కుమార్ సారథ్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు మోక్తాల వెంకటేష్, ట్రేజరర్ శివ శంకర్, లయన్ సీనియర్ మెంబర్స్ డాక్టర్ యుఎల్ చారి, గోపిశెట్టి నరసింహారావు, విజయ కుమార్, మండికారీ బాలాజీ, నరేష్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ లింగారెడ్డి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గణేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా హైదరాబాదు లోని ఆయన నివాసంలో గురువారం జిల్లా జాగృతి అధ్యక్షులు, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు దార మోని గణేష్ పూల మొక్కను అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిం చారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం గౌడ్, ప్రవీణ్ ఉన్నారు.

## కేపీఎల్ విజేత జైశ్రీరామ్ యూత్



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొట్ర గ్రామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన కొట్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో జైశ్రీరామ్ యూత్ మొదటి బహుమతి సాధించింది. గత మూడు రోజులుగా నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జై శ్రీరామ్ యూత్ కు స్పాన్సర్ జూలూరి బాలస్వామి రూ. 8 వేల నగదు తో పాటు షిల్డ్ ను అందజేశారు. ద్వితీయ బహుమతి వీ కింగ్స్ జట్టుకు రూ. 5 వేల తో పాటు షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజు. దశరథం యాదవ్, బలరాం యాదవ్, వెంకటనారాయణ , సక్రు నాయక్ , జంగయ్య ,పరమేష్ మాదిగ , అర్జున్, నిర్వాహకులు చందు, శివ, రవి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆలోచనలతో యువత లక్ష్యం వైపు పయనించాలి

### - వెల్టూరులో క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** యువత మంచి ఆలోచనలతో అన్ని రంగాల్లో విజయం సాధించి లక్ష్యం వైపు పయనించి భవిష్యత్తులో ఆర్థికంగా సామాజికంగా స్థిరపడాలని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పిలుపునిచ్చారు. క్రీడల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలో నూతన స్టేడియాలను నిర్మిస్తూ... క్రీడకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో గత 5రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీల విజేతలకు ఆయన గురువారం బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తుందని క్రీడలతో దేహదారుడెం లభించడమే గాక అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందవచ్చునని ఆయన అన్నారు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించి యువత సన్మార్గంలో నడవాలని ఆయన సూచించారు గ్రామంలో గత 5 రోజులుగా క్రీడలను నిర్వహించిన నిర్వాహకులు రాజశేఖర్ ఉదయ్ సతీష్ ధర్మేందర్లను ఎమ్మెల్యే అభినందించారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి , గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, మాజీ ఎంపిటిసి %ఎ%. వెంకటయ్య పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్లా తిరుపతి రెడ్డి, రవి, గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

***వెల్టూర్లో వ్యాపార సముదాయ ప్రారంభించిన ఎమ్మెల్యే...*** నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని దాంతో యువత భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడంతో పాటు వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని





ఆయన పిలుపునిచ్చారు గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారిపై గ్రామ యువకులు బాలకృష్ణ, నవీన్ ఏర్పాటు చేసుకున్న హెల్త్ మార్ట్, బైక్ పాయింట్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల వేటలో భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉద్యోగ ప్రయత్నాలతో పాటే స్వయం ఉపాధి పై దృష్టి సారిస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్న ఇద్దరి యువకులను ఆయన అభినందించారు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామ, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య, రమేష్, మాజీ ఎంపిటిసి %ఎ%. వెంకటయ్య గట్టు యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి టైలర్ రవి, బాబిరెడ్డి, వివేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వ్యవసాయ భూముల సర్వే తహసీల్దార్ మల్లారెడ్డి

### - నర్వలో ఇండ్ల సర్వే మ్యాపును పరిశీలిస్తు సర్వే జరుపుతున్న తహసీల్దార్ మల్లారెడ్డి, సర్వేయర్ రంగయ్య.




**నర్వ మేజర్‌న్యూస్:** పకడ్బందిగా గ్రామాల్లోని ఇండ్లను సర్వేలు జరుపుతున్నామని. తహసీల్దార్ మల్లారెడ్డి తెలిపారు. గురువారం నర్వ మండల కేంద్రంలో ఎమ్మార్వో మల్లారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బాలరాజ్, సర్వేర్ రంగయ్య, మరియు ఉండేకోడ్ గ్రామంలో. డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ మల్లేష్, పెద్దకడ్మూర్, లంకాల గ్రామాల్లో జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితర వీఆర్ఏలు రెవెన్యూ అధికారులు వాడవాడలు తిరుగుతూ ఇంటింటి సర్వేచేస్తున్నానరని తెలిపారు. ఇందులో ప్రధానంగ అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ కు సంబందించిన నివాసాలను పరిశీలించి అగ్రికల్చర్ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్నట్లయితే వాటిని సర్వే చేసి ఎన్ని గుంటల్లో ఇండ్లు నిర్మించారు. రైతు పట్టా పాస్ బుక్కులో ఇంకా ఎందుకు తొలగించ లేదని అలాంటి వ్యవసాయ భూములను రెవెన్యూ రికార్డులో ఉన్న భూములను విక్రయించుకున్న భూములను గుర్తించి గ్రామ సభల్లో సంబంధిత రైతులకు తెలిపి ఇట్టి సర్వే నంబర్ లోని భూముల వివరాలను జిల్లా కలెక్టర్కు నివేదిక అందజేస్తామని ఎమ్మార్వో మల్లారెడ్డి తెలిపారు. తదితరానంతరం ఇండ్లకు పోయిన భూములకు నాలాకు కన్వర్ట్ చేస్తామని తెలిపారు. ఇలా సర్వే చేయడం వలన రైతులకు వ్యవసాయం చేస్తున్న భూమి మాత్రమే మిగులుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా న్యాయవాదులు

### - సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనది - లీగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుదామోదర్ గౌడ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనదని లీగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు లో బార్ అసోసియేషన్ హాల్ లో జిల్లా న్యాయవాదుల సమక్షంలో సూర్య దినపత్రిక అఫీషియల్ క్యాలెండర్ ను జిల్లా న్యాయవాదుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనదని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచ%శీ%గా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. బార్ అసోసియేషన్ సభ్యుల చే సూర్య పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం చాలా సంతోషకరమని రిపోర్టర్లకు సూర్య పత్రిక యజమానులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొందరు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందడంలో సూర్య దినపత్రిక ముందువరుసలో ఉందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల ,పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సూర్య పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు బార్ అసోసియేషన్ సభ్యులు రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది, ఎం చెన్నారెడ్డి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందు నామాజీ బార్ సెక్షన్ ఉపాధ్యక్షులు కోశాధికారి ఆడిం శ్రీనివాస్ ఏ జి పి భీమ్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు ఎస్ నారాయణ కురుమన్న గౌడ్ ఈ నర్సింలు యాదవ్ కృష్ణగౌడ్ వినోద్ కుమార్, దత్తాత్రేయ చామకూర శ్రీకాంత్ క్రాంతి కుమార్ నరసింహులు తదితర జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# దరికిచేరని ధరణి దరఖాస్తులు..!

## - ముడుపులు ముడితే గాని ముందుకు సాగవన్న రైతుల ఆవేదన




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఎన్నిసార్లు ఆదేశించిన అధికారులకు మాత్రం అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమి సమస్యలపై ధరణిలో దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్న రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే అధికారులు మాత్రం సమస్యను వినడం లేదని నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని అంటున్నారు. ఆర్డీఓ లకు అన్ని మండలాల తహసీల్దార్లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ పలుమార్లు నిర్వహించిన కిందిస్థాయి అధికారులు మాత్రం పెడచెవున పెడుతున్నారని ధరణి పెండింగ్లో ఉన్న మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని తమ గోడు అధికారులకు చెప్పుకున్నామన్న వినే ఓపిక కూడా అధికారులకు లేకుండా పోయిందని కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే కాసురుకుంటున్నారని మా ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అంటున్నారు. మీ సేవలో చుట్టూ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగడమే తప్ప సమస్యలకు పరిష్కారం మార్గం లేదని అంటున్నారు. ధరణిలో సరి చేయడానికి అవకాశం ఉన్న చిన్నపాటి పొరపాట్లను కూడా పరిష్కరించకుండా అధికారులు అమాయక రైతులను మోసం చేస్తున్నారని అందిన కాడికి దండుకుని సమస్య పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ధరణిలో సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష కారణాలతో దరఖాస్తులు పరిష్కారం కాకుండానే దరఖాస్తులు రిజెక్ట్ అయిన సందర్భాలే ఎక్కువగా ఉన్నాయని బాధితులు చెపుతున్నారు. అందుకు గల కారణాలు కూడా చెప్పడం లేదని బాధితులు వాపోతున్నారు.

## గంద్రకోట కుమారస్వామికి ఆరాధన మహొత్సవములు





**ఆలంపూర్ మేజర్న్యూస్:** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అన్నదాన సత్రం%న% వ్యవస్థాపకులైన ,శ్రీ గంద్రకోట కుమారస్వామి శాస్త్రి కి ఆలయ ఈవో పురేందర్ కుమార్ ,ధర్మకర్త మండలి సభ్యులు ఆయన సమాధికి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన సత్రం కొరకు గంద్రకోట కుమారస్వామి పొలాలను విరాళాలను సేకరించి ఆయా ప్రదేశాల నుండి ఆలయాలకు వచ్చే భక్తులకు ఈ ప్రాంతంలో అన్నదానం ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ మూలో అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ అధికారులు పాలకమండ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం గంద్రకోట కుమారస్వామి శాస్త్రి ఆరాధన మహొత్సవములు అంగరంగ వైభవంగా ఆలయంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాలకమండ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు 50వేల క్రీడా దుస్తులు కిడ్స్ అందజేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 17 నుండి 20 వరకు ఒరిస్సా రాష్ట్ర భువనేశ్వర్, పూరి లో జరుగు జాతీయ స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళల, పురుషుల పోటీలలో పాల్గొంటున్న, తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ జట్ల క్రీడాకారులకు ఈ నెల 15న వరంగల్ రైల్వే స్టేషన్ లో స్వంత ఖర్చులతో 50 వేల విలువైన క్రీడా దుస్తులను ట్రాక్ షూట్స్ ,ప్లేయింగ్ కిట్ ను రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య చేతుల మీదుగా అందజేసి, అభినందించి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, తెలంగాణ రాష్ట్రం కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ... 2015 అనంతరం ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఇప్పటివరకు క్రీడాకారులకు 12 లక్షలు ఖర్చుపెట్టి, క్రీడాకారులకు క్రీడా దుస్తులను వారి ఖర్చుల కొరకు, క్రీడాకారులను ప్రోత్సహించినట్లు ఆయన తెలిపారు. 2015 నుండి షూటింగ్ బాల్ క్రీడల్లో నారాయణపేట జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో 96 మంది క్రీడాకారులను, జాతీయస్థాయిలో 32 మంది క్రీడాకారులను, అంతర్జాతీయ స్థాయిలో నలుగురు క్రీడాకారులను పంపినట్లు ఆయన తెలిపారు.క్రీడలు అంటే నాకు ప్రాణం అని నేను బ్రతికున్నంత వరకు క్రీడాకారులకు క్రీడా రంగానికి సేవ చేస్తూనే ఉంటానని బి.గోపాలం తెలిపారు. షూటింగ్ బాల్ క్రీడలకు సేవలందిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును, ప్రస్తుతము జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రీడాకారులు మేఘవర్ష మక్తల్, అఖిల, మంజునాథ్ ,సాయికుమార్ గద్వాల్ లను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.శ్రీనివాసులు ,సిహెచ్. ఐలయ్య నిర్వాహణ కార్యదర్శి పవన్ కుమార్, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ కుమార్, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులు అభినందించారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : జిల్లా కమిటీ సభ్యులు రాజు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి .రాజు కోరారు. గురువారం అల్లంపూరు పట్టణ కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజల నుండి 7680 రూపాయలువిరాళాలు సేకరించామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. రాజు మాట్లాడుతూ, సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు సంగారెడ్డి లో ఈనెల 25 నుండి 28 వరకు జరుగుతాయని తెలిపారు 25న లక్షలాది మందితో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఉంటుందని జిల్లాలో ఉన్న కార్మిక కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు బృందా కారత్ బీవీ రాఘవులు వస్తున్నారని తెలిపారు .మహాసభలలో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు సంపూర్ణంగా అమలు చేయాలని కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా మతతత్వ విధానాలు ప్రజల మధ్య పెంచి పోషించి మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అల్లంపూర్ టౌన్ కార్యదర్శి కె వెంకటస్వామి, మండల కమిటీ సభ్యులు బి నరసింహ ,నాయకులు నాగరాజు, అయ్యప్ప ,చిన్న రాయుడు ,గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయలందర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సతీమణి





**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రమేశ్వర స్వామి ఆలయాలను అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసిసి ఇన్చార్జి ఎస్ఏ సంపత్ కుమార్ సతీమణి మహాలక్ష్మి కుటుంబ సభ్యులు డిప్యూటి కలెక్టర్ షర్మిల ,సినీ యాంకర్ ప్రదీప్ ,లయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ ,అర్చకులు సాదర స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు ,జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయచకులు వీరికి ఆలయాల విశిష్టతల గురించి వారికి వివరించారు. ఆలయ ఈవో పురేందర్ కుమార్ వారికి తీర్థప్రసాదాలను అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు. వీరి వెంట పట్టణ యూత్ అధ్యక్షుడు నరసింహ, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి ఎర్రవలి మండల అధ్యక్షుడు వెంకటేష్ ,ధర్మకర్తలు సరస్వతి ,నాగ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అ 'పూర్వ ' సమ్మేళనం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో 2013-14 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థులు గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు వారి చదువు, ఉద్యోగ జీవితంతో పాటు వివాహ విషయాలు మాట్లాడుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో పూర్వ జ్ఞాపకాలు నెమరివేసుకున్నారు. అనంతరం నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంత్ రెడ్డి, గణప శ్రీనివాస్, రాజేష్ కుమార్, సిద్రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్రములు, రవికుమార్, కిరణ్, జ్యోతి, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే. ఫుడ్ కమిషన్ ఛైర్మన్



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండలం చెర్కూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ మందాత బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలోపాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి ఈ సందర్భంగా దేవాలయానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి ప్రతి సంవత్సరం ఈదమ్మ మాంధాత మాతంగి జాతర గ్రామ ప్రజలు జనాలు కలిసికట్టుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు అదేవిధంగా జాతర సందర్భంగా ఈదమ్మ బోనాలు ముగ్గుల పోటీలు మరియు సవరమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తారు ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అదేవిధంగా ప్రతి సంవత్సర నిర్వహించే ఈ జాతర ఈ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు .కన్నుల పండుగ గా సాగుతుంది ఈ జాతర సందర్భంగా గ్రామ ప్రజలు సల్లంగా ఉండాలని ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సల్లగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్లు పురుగుల నరసింహ, నిరంజన్,రైతు అధ్యక్షుడు భాస్కర్ రావు, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, బచ్చలకురా శ్రీను, మైసయ్య, లాలయ్యా భాషా, అలీల్, నాగయ్య, ప్రసాద్, పోలే అశోక్, జంగయ్య, కొండల్, సందీప్, రామచంద్రాయ్య, ప్రవీణ్ శేఖర్, గణేష్, దశరథ్, రవికుమార్, నరసింహ, యాదగిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండల పాస్టర్ ఫెలోషిప్ మండల అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం.



**బిజినేపల్లి మేజర్ న్యూస్:**మండల కేంద్రంలో పాస్టర్స్ మండల ఫెలోషిప్ మండల అధ్యక్షులు మిఖాయేలు. మండల ప్రధాన కార్యదర్శి. కే విజయభాస్కర్ లను గురువారం మండల క్రైస్తవ సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సమాజంలో విశ్వాసులు క్రీస్తు ప్రేమను కలిగి జీవించాలన్నారు. మండలంలోని పాస్టర్స్ ను. విశ్వాసులను సమన్వయపరిచి ముందుకు సాగుతూ యేసుక్రీస్తు ప్రభువు ప్రేమించిన విధంగా ప్రజలను. అధికారులను. నాయకులను ప్రేమించే విధంగా ప్రేమ గుణం చూపుతూ ముందుకు సాగాలని వారు కోరారు. అదేవిధంగా మండల ఫెలోషిప్లో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు వస్తే సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుద్ధులుగా జీవించి ఇతరులకు మాదిరికరంగా జీవించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాస్టర్ నతానియల్. విశ్వాసులు మంగి కృపయ్య. నాగేష్. సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన. ఐదు గంటలపాటు రోడ్డుపై స్తంభించిన ట్రాఫిక్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన బంగారు, మహేష్, జంగమ్మ బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు బైఠాయించి ధర్నా నిర్వహించారు, ఐదు గంటలపాటు రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ధర్నా విరమించే ప్రసక్తే లేదని వారు పేర్కొన్నారు, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు, పోలీసులు సర్ది చెప్పే విధంగా చూసిన ధర్నా వరమింప చేయలేదు, ఆఖరికి సీఐ నాగార్జున జోక్యం చేసుకోవడంతో ధర్నా విరమించారు, ఈ కార్యక్రమంలో వట్టపు బాలయ్య, మట్ట నరేష్ గౌడ్, పర్షపాకుల శేఖర్, వట్టెం కిషోర్, బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### రిటైర్మెంట్ వయోపరిమితి పెంచే ఆలోచన విరమించుకోవాలి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్




**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ రిటైర్మెంట్ వయోపరిమితిని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలని టీఎస్ యుటిఎం జిల్లా అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం అసంఘం జిల్లా కార్యాలయం జరిగిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో అయన మాట్లాడుతూ విద్య కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదని మానవ,సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. విద్య విశిష్ట తను ప్రభుత్వం గుర్తించి, అందరికి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యావిధానం పేరుతో విద్యను దూరం చేసే విధానాలను మేధావులు, విద్యావేత్తలు వ్యతిరేకించాలని కోరారు. విద్యను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాలను నిలువరించకపోతే సమాజంలో అసమానతలు, మూఢనమ్మకాలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు రాజ్యాంగ బద్దంగా నాణ్యమైన విద్యను అందించాలని టీఎస్ యుటిఎఫ్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ– కుబేర్లో పెండింగ్ లో ఉన్న జీపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, సరెండర్ ఉపాధ్యాయుల డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, డీఈఓ దగ్గర పెండింగ్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్.నర్శిములు నాయకులు మన్యం, అజయ్, కిష్ట్యానాయక్, వెంకటయ్య, సుదర్శన్, ఖాదరయ్య, జయంతి, అర్చన,శివరాజ్ పాల్గొన్నారు.

## కోటకొండ, గార్లపాడు, కానుకుర్తి గ్రామాలను మండలలుగా ప్రకటించాలి..!!

**- రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని..**

**- ఎం.హన్మేష్ సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్..**






**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కోటకొండను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మూడు రోజులపాటు జరిగే ధర్నా కార్యక్రమ ప్రారంభానికి సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం . హన్మేష్ హాజరై మూడు రోజుల ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంబడే కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే పర్నిక రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి లు హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటిదాకా కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేదు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదారు సంవత్సరాల నుండి మండలం కోసం అనేక ఉద్యమాలు అన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న పరిపాలించే పాలకులు పట్టించుకోవడం కోటకొండలో గత సంవత్సరం కోటకొండూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 155 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొని మద్దతు తెలిపారు. గెలిచిన తర్వాత మండలాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. తమకు కావలసిన కొన్నింటిని మాత్రం ఏర్పాటు చేసుకొని మిగతా మండలాల సంగతి గాలికి వదిలేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే రకమైన వైఖరితో కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయలేదు. దాంతో కోటకొండ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు మండలం ఏర్పాటు చేస్తామన్న హామీతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించారు. గెలిచిన తర్వాత మండలం వస్తుందో రాదో అయోమయ పరిస్థితిలో ఉందన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివకుమార్ రెడ్డి స్పందించి కోటకొండ, గార్లపాడు, కాన్ కుర్తి లను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో త మూడు రోజులపాటు సి పి ఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమనికి పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దీనికి ప్రజలు యువకులు మండలాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు భాగస్వాములై జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ తరఫున కోరుతున్నామనారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి. రాము,డివిజన్ కార్యదర్శి కె. కాశీ నాథ్, జిల్లా నాయకులు యాదగిరి, జయలక్ష్మి లు పాల్గొని టిడిపి రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ గారి టిడిపి పార్టీ బృందం ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, వెంకట్ రాములు,హాజీ మల్లన్, హనుమంతు, ఇస్మాయిల్ ,రైతు సంఘం నాయకులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, నారాయణ, ఎదురింటి రాములు, సుభాష్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బి నరసింహులు , ఎదురింటి నరసింహులు, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య నాయకులు కే . సునీత కోటకొండ ఎంపీటీసీ, సరళ మాజీ ఎంపీటీసీ, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ , జిల్లా కార్యదర్శి అంజి,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, జిల్లా సహాయ కార్యదర్శి సలీం, మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కేంచే నారాయణ, మండల నాయకులు కోస్గి భీమేష్, అబ్దుల్, చుక్క కేశవులు, నయుం, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సాయి, గౌస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ గోడప్రతుల ఆవిష్కరణ

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు యస్. కిరణ్**



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 21 న హైద్రాబాద్ లో జరిగే, కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభల గోడపత్రిక సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు యస్.కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్, సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు లు మాట్లాడుతూ...మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ లెనిన్ కృషిని రచనలను మననం చేసుకోవాలని ఈ నెల 21న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే వంద సంవత్సరాల ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ లెనిన్ నిర్దిష్ట పరిస్థితులు నిర్దిష్ట పరిశీలననే మార్క్సిజానికి గుండెకాయ అని చెప్పి ఈ అవగాహన ప్రకారమే రష్యా నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా పరిశీలించి అనేక గ్రంథాలను లెనిన్ రచించాడని వీటినే మనం లెనినిజం అంటామని తెలిపారు. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పంచదేవు పాడు రాజు, వెంకటేష్, భూమనంద, ఆనంద్, నరసింహ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడుల వద్ద గుండా రాజకీయం చేస్తున్న గువ్వల బాలరాజు : కాంగ్రెస్ పార్టీ నేతలు







**అచ్చంపేట మేజర్న్యూస్:** అచ్చంపేట పట్టణంలో బుధవారం రాత్రి శ్రీ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవం సందర్భంగా పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు ఆలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రత నెలకొంది. అడ్డుకున్న సిఐ, ఎస్ఐ, మీద దౌర్జన్యం చేసేందుకు ప్రయత్నించగా గుండాయిజం ప్రదర్శిస్తున్నారని, అచ్చంపేట పట్టణంలో మళ్ళీ కొత్త నాటకానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెర లేపాడని, ప్రశాంతంగావున్న అచ్చంపేటను మళ్లీ రౌడీ రాజ్యంకు తెరలేపిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట పట్టణంలో భ్రమరాంబ గుడి దగ్గర ముందుగా వచ్చి ఎమ్మెల్యే దంపతులు పూజ నిర్వహిస్తున్న సమయంలో వాళ్లను ఆపి నాకు పూజ అనుమతి ఇవ్వాలని చెప్పగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఓటమిపాలైన తీరు మార్చుకొని గువ్వల బాలరాజు కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు తీరు మరేదాక నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

సూర్య
www.suryaa.com



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల్ చెడ్ లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎండి జాంగిర్ కుటుంబానికి ఆయన స్నేహితులు గురువారం రూ. 26,000 ఆర్థిక సాయం అందజేశారు. పెద్దమునగల్ చెడ్ లో ఎండి జాంగిర్ ఇంటిదగ్గర 2003-2004 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ కు చెందిన ఏం చంద్రశేఖర్, డి శ్రీనివాసులు, శీను నాయక్, రాజు, నరేష్ సాగర్, ఆధ్వర్యంలో మిత్రులు ఎండి జాంగిర్ భార్య నసియా బేగంకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాసియా బేగం ఆర్థిక సాయం చేసినందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థులు, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ ,మల్లేష్ ,రాజ్ కుమార్, వహీద్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అడ్డాకుల మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ అనుసంధ గ్రామం దుబ్బపల్లెలో కొన్ని రోజుల క్రితం లక్ష్మారెడ్డి అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి గురువారం దుబ్బపల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ నాయకులు విజయ కుమార్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు యాదయ్య, శ్రీశైలం యాదవ్,రంజిత్ కుమార్ రెడ్డి, వి.ప్రతాప్ రెడ్డి, శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాంగోపాల్, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, శంకర్ రెడ్డి, కర్నే నారాయణ,శివకుమార్ యాదవ్, నరేందర్ సాగర్, వార్డ్ నెంబర్ అనిల్, డి.రవీందర్ రెడ్డి,నల్లల రాములు ,రామకృష్ణారెడ్డి, పంచవటి శీను, కావలి నాగరాజు, సాకలి సురేష్, మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన ప్రభుత్వ పథకాల పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వ పథకాల కొరకు దరఖాస్తు చేసుకున్న,లబ్ధిదారుల పరిశీలన కార్యక్రమం గురువారం నుండి మండల ప్రభుత్వ అధికారులు 7గ్రూపులుగా వివిధ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగుతుంది.ఎంపీడీవో జయరాం నాయక్ మండల పరిధిలోని ఇప్పటూరు,చౌటపల్లి,కూచూరు గ్రామాలలో పర్యటించి,రైతుభరోసా,రేషన్ కార్డ్ ల దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం కశింనగర్ ఎర్రగటు తాండాకి చెందిన మూడవత్ రాములు ఆర్థిక సమస్యవలన మృతి చెందారు. ఇట్టి విషయాన్ని గ్రామ యూవకులు నీలేష్, రాజు, నాగేష్, రాము, హన్మంతు, గోపి, రమేష్, మోహన్, తదుపరి యూవకులు వనపర్తి జిల్లా యూవ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్‌కు తెలియపరచక వెంటనే స్పందించిన సాయి యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరార్శించి కుటుంబానికి 5,000/-రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## రేషన్ కార్డుల ధరకాస్తుల పరిశీలన పూర్తి చేయాలి
## ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ:** రేషన్ కార్డుల కోసం ధరకాస్తులు చేసుకున్న లబ్దిదారులకు సంబంధిత వివరాలపై పూర్తి వివరాలతో అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పూర్తి వివరాలను సేకరించి, ఈనెల 19 నాటికి పూర్తి చేయాలని ఎంపిడిఓ ఇసాక్ హుస్సేన్ అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో పంచాయతీ కార్యదర్శులు రేషన్ కార్డుల సంబంధిత వివరాల నమోదు చేపట్టారు. మండల కేంద్రంలో చేపట్టిన వివరాల నమోదును ఎంపిడిఓ ఇసాక్ హుస్సేన్ పరిశీలించి, త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా 555 మంది రేషన్ కార్డు కోసం ధరకాస్తులు దారులు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, చెన్నకేశవులు, పవన్ కుమార్, రవి, మల్లేష్ ,శ్రవణ్ కుమార్, నజీనా, శ్రీను, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యం కాని భూముల సర్వే.



**గుండుమాల్ మేజర్ న్యూస్:** వ్యవసాయానికి యోగ్యం కాని భూములను మండల తహసీల్దార్ భాస్కర్, మండల వ్యసాయాధికారిణి రేష్మా రెడ్డి లు పరిశీలించారు . గురువారం మండల పరిధిలోనిఅమీంకుంట్ల, బోగారం గ్రామాలలో వ్యవసాయ సంబంధిత భూములు సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నెంబర్ల ఆధారంగా ప్రభుత్వ వీధి విధానాలను ప్రజలకు వివరించారు . రెండు గ్రామాల రైతులు , ప్రజలతో కలిసి సాగు యోగ్యం కానీ 16ఎకరాల 22 గుంటల భూములను గుర్తించినట్లు వారు తెలిపారు. సాగులో ఉన్న పంట పొలాలకు ప్రభుత్వం రైతూ భరోసా అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్ర్యమంలో ఏ ఈ ఓ లు తిరుపతి, నరేందర్, ఆర్ ఐ వెంకట్రములు, సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరి, రికార్డు అసిస్టెంట్ పాండు, రాములు, పంచాయితీ కార్యదర్శి రామాంజనేయులు, ఆశన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోకారంలో గడ్డివాము దగ్ధం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని గోకారం గ్రామానికి చెందిన రైతు దామర్ల వెంకటయ్య తన పశువులకు మేత కోసం ఇటివల నల్గొండ జిల్లా నుంచి వరి గడ్డిని కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. ఇంటి ఆవరణంలో గడ్డి వామును పెట్టి దానిపై టార్పాలిన్ కవర్ను కప్పి ఉంచాడు. గురువారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాముకు నిప్పు పెట్టారు. వెంకటయ్య ఇంటినుంచి మంటలు. పొగలు వస్తుండడంతో గమనించిన చుట్టు పక్కల వాళ్ళు వెంటనే ఇంటిలో ఉన్న వెంకటయ్యను నిద్రలేపడంతో అప్పటికే పూర్తిగా గడ్డివాము దగ్ధమైంది. కాలిపోయిన వరిగడ్డి విలువ రూ.20 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వెంకటయ్య కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**లింగాల,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన లింగాల మండల శివారులో గురువారం జరిగింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ధారారం గ్రామానికి చెందిన గుర్రాల బొజ్జయ్య (55) గురువారం మండల కేంద్రమైన లింగాలకు వచ్చి పనిముగించుకొని తిరుగు ప్రయాణంలో తన ద్విచక్ర మోటరు వాహనంపై ధారారం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో అదుపుతప్పి చెట్టుకు బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య అలివేల, ఐదుగురు సంతానం కలరు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదు.
## ఆపరేషన్ స్మైల్ టీమ్ ఎస్ఐ కృష్ణయ్య




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదని స్మైల్ టీమ్ ఎస్ ఐ కృష్ణయ్య అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలో షాపులను తరిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా 14 సం,, రా ల బాల కార్మికుడు ట్రాక్టర్ షోరూం లో పని చేస్తున్నాడు. అట్టి బాలుడినీ స్మైల్ టీమ్ బృందం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రము లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ పై లక్ష్మణరావు ముందు హాజరు పర్చి పనిలో పెట్టుకున్న యజమాని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కడ కూడా పనుల్లో పెట్టుకుంటే కేసులు నమోదు తో పాటు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమం లో కల్వకుర్తి స్మైల్ టీం సభ్యులు డి సి పి యు యూనిట్ మదు బాబు, కల్వకుర్తి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జూనియర్ అసిస్టెంట్ సప్తగిరి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మల్లీశ్వరి, ఏ ఎస్ ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ పద్మావతి, కానిస్టేబులు రామకృష్ణ, ఝాన్సి, కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ఐజ మేజర్ న్యూస్ :** నేటి మధ్యాహ్నాం 3.00 నుంచి 5.00 గంటల వరకు 33/11కెవి ఏస్ఏస్ మేడికొండ సబ్ స్టేషన్ నుండి వెళ్ళు 11కెవి మేడికొండ చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ అంతరాయం కలిగించే వాటిని తొలగించడం జరుగుతుంది అని కావున 11కెవి మేడికొండ ఫీడర్ పరిధిలోని మేడికొండ గ్రామాలకు మధ్యానం 3.00 గంటల నుండి 5.00 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది అని విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించగలరని తెలియచేస్తున్నాము అని విద్యుత్ అధికారులు తెలిపారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : సిఐ చంద్రశేఖర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారిపై నారాయణపేట క్రాస్ రోడ్డు లో మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యస్.ఐ లు , పోలీస్ సిబ్బంది హెల్మెట్ వినియోగించిన ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ... వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారించే ఉద్దేశంతో ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణం రాజు, శివశంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

### - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మాజీ కేంద్ర కేబినెట్ మంత్రి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత ఎస్, జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా గురువారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి హైదరాబాద్ లోని స్ఫూర్తి స్థల్ జైపాల్ రెడ్డి స్మారకం వద్ద పూలు జల్లి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన జైపాల్ రెడ్డి సేవలు ఎనలేని వన్నారు, ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన వైస్ చైర్మన్



**వంగూరు మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మార్కెట్ యార్డ్ ను గురువారం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో రైతులు పండించి తెచ్చిన వేరుశనగ కొనుగోళ్ళను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించి తెచ్చిన పంటలకు మార్కెట్ యార్డ్‌లో గిట్టుబాటు ధరతో పాటు తూకంలో అవకతవకలు జరగకుండా రైతులకు మేలు జరిగే విధంగా వ్యాపారస్తులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు వ్యాపారస్తులు రైతులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి. అమరేందర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) పి. అమరేందర్ గురువారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నల్గొండ జిల్లా జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేసి, జిల్లాకు అదనపు కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు.

## రేషన్ కార్డు సర్వే ప్రారంభం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీలో రేషన్ కార్డుల సర్వే ప్రారంభమైనట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్‌తెలిపారు. గురువారం సర్వే నిర్వహిస్తున్న ఏరియాలో కమిషనర్ సందర్శించి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ఆఫీసర్లు లబ్ధిదారులను ఫోన్ ద్వారా సంప్రదించి, ఇంటికి వచ్చి సర్వే నిర్వహిస్తారని తెలిపారు, మీకు అవసరమైన సేవలు పొందేందుకు సహకరించాలని ఫోన్ కాల్ వచ్చినప్పుడు మీ వరాలు అందించాలని సూచించారు, సర్వే సమయంలో అవసరమైన డాక్యుమెంట్లను అందించాలని తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తామని కమిషనర్ మహమ్మద్ షేక్ పేర్కొన్నారు.

## రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### - ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మిస్తాం - ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి
### - సల్కెలా పురంలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలను అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తామని గత పాలకుల ఆహారంలో అవినీతి రాజ్యమేరిందని వారి నిర్లక్ష్యానికి గ్రామాలు అభివృద్ధిలో పూర్తిగా ఉంటూ పడిపోయాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆరోపించారు. ఖిల్లా ఘనపురం మండలం సల్కెలాపురం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో గిరిజన మహిళలు సాంప్రదాయా నృత్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సల్కలాపురం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని గౌరారం, మంగనూరు రోడ్లను నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అభివృద్ధి చాటున అంతా అవినీతిమయం నడిపించారని ఎమ్మెల్యే విమర్శించారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని సెల్కెలాపురం గ్రామంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఆయన అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా పథకం అందజేస్తామని వ్యవసాయ కూలీలకు సైతం 12 వేల రూపాయలను అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయి చరణ్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు , రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, రవీందర్ రెడ్డి, బాలరాజు యాదవ్ , బాధ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి డిఎన్ఆర్..

### - ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న నేత
### - గజ మాలతో ఘన స్వాగతం పలికిన డిఎన్ఆర్ యువసేన సభ్యులు





**ఊర్కొండ, మేజర్ న్యూస్:** పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే నేత ఊర్కొండ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి (డీ ఎన్ ఆర్) అని డిఎన్ఆర్ యువసేన సభ్యులు అన్నారు. మండల కేంద్రంలో డిఎన్ఆర్ జన్మదిన వేడుకలు గురువారం గజ మాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ యువసేన సభ్యులు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో తన స్థానం ప్రజల కోసమే తన రాజకీయ ప్రస్థానం అని మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అనునిత్యం ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని నేనున్నానంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా ఎంతోమందికి సహాయం చేసే గుణం కలిగినటువంటి నిఖిల్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, కోరుకుంటూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఊర్కొండ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిఎన్ఆర్ యువసేన సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్కేలాపురంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సల్కలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించాలని యువతి యువకులు ఏదో ఒక రంగంపై పట్టు సాధించి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పిలుపునిచ్చారు .వనపర్తి నియోజకవర్గం ఖిల్లా గణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో గురువారం స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు శంకుస్థాపన చేశారు ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా గ్రామంలోని యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మనకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు , రాములు నాయక్, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, రవీందర్ రెడ్డి, బాలరాజు యాదవ్ , భధ్యా నాయక్ తదితర గ్రామస్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757